# ఈనెల 29న, మాంస వ్యర్థాలకు వేలంపాట



తుర్కయంజాల్ సూర్య టుడే:తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని అన్ని చికెన్ మరియు ఇతర మాంస వ్యర్థాల సేకరణకు ఈనెల 29న, బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు పుర కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం రాగన్న గూడ వార్డు కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొను వారు రూ. 20వేలడి.డిని "కమిషనర్ తుర్కయంజాల్ పురపాలక సంఘం" పేరిట చెల్లించి, సంబంధిత పత్రాలను ఈ నెల 28, లోపు సమర్పించాలని కోరారు. కనీస నిర్ణాయాక విలువ 05 లక్షల రూపాయలు ఉన్నట్లు నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి, ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు, లేని యెడల వేలం రద్దు చేయబడుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనువారు తుర్కయంజాల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఇతర వివరాలకు 9966995842, 9014491650 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ హరీష్, జవాన్లు తెలిపారు.